## వీరభద్రస్వామి ఆలయ హుండీ లెక్కింపు

కురవి, డిసెంబర్ 15: కురవి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ హుండీలోని కానుకలను శుక్రవారం ఆలయ అధికారులు లెక్కించారు. సెప్టెంబర్ 27 నుంచి డిసెంబర్ 14వ తేదీ వరకు హుండీ కానుకలు మొత్తం రూ.26,19,249 వచ్చాయి. అందులో వీరభద్ర స్వామి హుండీ 19,93,732, భద్రకాళీ అమ్మవారికి హుండీ రూ.6,25,517 కానుకగా సమకూరినట్లు ఆలయ ఈవో సత్యనారాయణ తెలిపారు. ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ నందనం కవిత పాల్గొన్నారు.



వీరభద్ర స్వామి ఆలయం హుండీ లెక్కిస్తున్న ఆలయ అధికారులు

## బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

పెద్దవంగర, డిసెంబర్ 15: మండల కేంద్రానికి చెందిన చిలుక మనోరమ, దీకొండ యాదగిరి గురువారం మృతిచెందగా, వారి కుటుంబాలను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. చిలుక ఎల్లయ్య ఇటీవల మృతిచెందగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వీ రామచంద్రయ్యశర్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, ఎంపీటీసీ రవీందర్‌నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ రవి, యాదవ సంఘం మండల నాయకులు శ్రీనివాస్, నాయకులు సుధీర్‌కుమార్, రాము, భిక్షపతి, నారాయణ ఉన్నారు.



నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## అదనపు కట్నం కోసం వేధింపులు

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు

గార్ల, డిసెంబర్ 15: అదనపు కట్నం కోసం భర్త వేధిస్తున్నట్లు బాధితురాలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు తేజావత్ శ్రుతిబాయి శుక్రవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హనుమకొండలోని న్యూశాయంపేట వాసవీ కాలనీకి చెందిన ఇస్లావత్ శంకర్‌తో 2020 సంవత్సరంలో తన వివాహం జరిగిందని తెలిపారు. సంసార జీవితం రెండు నెలలు సజావుగా సాగగా, ఆ తర్వాత భర్త శంకర్ లండన్‌కు వెళ్లేందుకు రూ.50లక్షలు అదనంగా కట్నం తీసుకురావాలని అతడితోపాటు మామ మామ రాగ్యానాయక్, అత్త లక్ష్మిదేవి, ఆడబిడ్డ మయూరి తనను మానసికంగా, శరీరకంగా వేధింపులకు గురిచేశారని వివరించారు. దీంతో ఈనెల 6వ తేదీన గార్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నా. కేసు నమోదైనట్లు ఎఫ్ఐఆర్ కాపీ చూపారు.



ఎఫ్ఐఆర్ కాపీ చూపుతున్న బాధితురాలు శ్రుతిబాయి

## గిరిజన కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

గూడూరు, డిసెంబర్ 15: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శు(జేపీఎస్)లను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లెం కోటి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతంలో జీవో నంబర్ 145 ప్రకారం గిరిజనులనే పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని, వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారిని మైదాన ప్రాంతానికి తరలించి, గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలని కోరారు. ఏఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల సుమన్, సంఘం ప్రచార కార్యదర్శి తాటి మధు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కోటి

# రేపటి నుంచి ధనుర్మాస వేడుకలు

- సిద్ధమైన వైష్ణవ ఆలయాలు
- సుప్రభాతానికి బదులు గోదాదేవి తిరుప్పావై పాశురాలతో మేలుకొలుపు

మరిపెడ, డిసెంబర్ 15: ధనుర్మాస (మార్గశిర) వేడుకలకు వైష్ణవ ఆలయాలు సిద్ధమవుతున్నాయి. ఆండాల్ తల్లి ప్రవచించిన తిరుప్పావై పాశురాలతో ఆదివారం నుంచి నెల రోజులపాటు స్వామివారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ధనుర్మాస వ్రతం అంటే శ్రీవ్రతం అని, గోదాదేవి ధనుర్మాస వ్రతాన్ని ఆచరించి సాక్షాత్తు మహావిష్ణువును ప్రసన్నం చేసుకుని భర్తగా పొందిందని అర్చకులు చెబుతుంటారు. లక్ష్మీనారాయణులను ప్రసన్నం చేసుకునే శ్రీవ్రతం చేపట్టిన యువతులకు సద్గుణాలు కలిగిన భర్త పొందుతారని భక్తుల నమ్మకం. వైష్ణవ ఆలయాల్లో వేంకటేశ్వర సుప్రభాతానికి బదులుగా ధనుర్మాసంలో నెల రోజులపాటు గోదాదేవి ప్రవచించిన పాశురాలను ఆలయాల్లో స్వామివారి మేలుకొలుపుగా వేయటం ఆనవాయితీ. మండలంలోని ఎర్జర్ల, గుండెపూడి, మాకుల వేంకటేశ్వర ఆలయం, మున్సిపల్ కేంద్రంలోని సీతారామంజనేయ ఆలయం, నీలికుర్తి, ఎల్లంపేట తదితర గ్రామాల్లోని వైష్ణవ ఆలయాల్లో వేకువజాము నుంచి తిరుప్పావై వేడుకలతో ఉత్సవాలు జరగనున్నాయి. సముద్రాల సిద్ధార్థ శర్మ మాట్లాడుతూ ధనుర్మాసాన్ని పురస్కరించుకొని వైష్ణవ ఆలయాల్లో నెలరోజులపాటు వేంకటేశ్వర సుప్రభాతానికి బదులుగా గోదాదేవి ప్రవచించిన తిరుప్పావై పాశురాలతో స్వామి వారి మేలుకొలుపు చేయనున్నట్లు తెలిపారు.



మరిపెడలోని సీతారామాంజనేయ ఆలయం

# తొర్రూరులో అన్నదానం

తొర్రూరు, డిసెంబర్ 15: కాంగ్రెస్ నేత హనుమాండ్ల తిరుపతిరెడ్డి బర్త్ డే సందర్భంగా మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్, యువజన నేత తూనం శ్రావణ్‌కుమార్ శుక్రవారం కేక్ కట్ చేసి మహా అన్నదానం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కౌన్సిలర్లు భూసాని రాము, నర్కూటి గజానంద్, మహిళా అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, అచ్చిరెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, కొమరయ్య, ధరావత్ సోమన్న, జలకం శ్రీనివాస్, విజయపాల్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సోమిరెడ్డి, మహేందర్, వెంకన్నయాదవ్, రామ్మూర్తియాదవ్, నర్సయ్య, ముదసాని సురేశ్, శ్రీనివాసచారి, రవినాయక్, రాయపల్లి రాజు, ప్రహ్లాద్, లక్ష్మణ్, సురేందర్, తండా రవి, లింగన్నగౌడ్, భిక్షంనాయక్, మనోహర్, రాజేశ్‌యాదవ్, భరత్, హరికృష్ణ, అభిరామ్, నాగరాజు పాల్గొన్నారు.



తొర్రూరులో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి, కాంగ్రెస్ నాయకులు

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్

పెద్దవంగర, డిసెంబర్ 15: చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని ప్రధానోపాధ్యాయుడు పీ కళాధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని గ్రామాల్లో బడిబయట పిల్లలపై సీఆర్పీలు నిరంజన్, వీ సంతోష్ సర్వే చేస్తున్నారు. బడి బయట ఉన్న పస్తం శ్రావణి, శ్రీలత, నవ్య, రాజేశ్‌ను పెద్దవంగర ప్రాథమిక పాఠశాల, చిన్నవంగరకు చెందిన యాసారపు ముఖేశ్‌ను అవుతాపురం ఉన్నత పాఠశాలలో 7వ తరగతిలో చేర్పించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు శ్రీను, ప్రదీప్, రాజేశ్ పాల్గొన్నారు.



బడిబయట పిల్లలను బడిలో చేర్పిస్తున్న సీఆర్పీ నిరంజన్

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

నెల్లికుదురు, డిసెంబర్ 15: మండలంలోని రామన్నగూడెంలో మహా పడిపూజ గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ప్రముఖ పురోహితులు శివశర్మ, సంతోశ్‌శర్మ, సునీల్‌శర్మ ఆధ్వర్యంలో 18వసారి మాల ధరించిన పాశం రమేశ్, గాండ్ల సుధాకర్ నేతృత్వంలో గ్రామ ప్రధాన కేంద్రంలో హరిహరపుత్ర అయ్యప్ప మహా పడిపూజోత్సవం నిర్వహించారు. గణపతి హోమం, గోపూజ, కలశపూజ చేశారు. సాయంత్రం మహాపడిపూజ సందర్భంగా ఇనుగుర్తి మధు భజన భక్త బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి నామ స్మరణతో గ్రామం మార్మోగింది. అయ్యప్ప మాలధారులు, భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. గ్రామస్తులంతా పెద్ద సంఖ్యలో హాజరై తిలకించారు. పడిపూజలో కాసం రంజిత్‌రెడ్డి, ఆకుతోట సతీశ్, కనకం శ్రీనివాస్, అశోక్, సంతోశ్, యాకన్న, రామకృష్ణ, దేవేందర్ పాల్గొన్నారు.



## కురవి ఆశ్రమ పాఠశాల తనిఖీ

కురవి, డిసెంబర్ 15: మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలను శుక్రవారం స్యానిల్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు డీసీఎస్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా స్యానిల్ గెజిటెడ్ ఉపాధ్యాయుడు పీ గాగునాయక్ ఆధ్వర్యంలో రికార్డులను, బోధన సరళిని పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు విద్యార్థులకు అందుతున్నాయా? అడిగి తెలుసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల పనితీరును సమగ్రంగా పరిశీలించారు. విషయ నిపుణులు రమాదేవి, సరస్వతి, లక్ష్మి, వీరస్వామి, ఫూల్‌సింగ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అనిల్‌కుమార్, హెచ్ డబ్ల్యూవో పద్మ పాల్గొన్నారు.



ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేస్తున్న స్యానిల్ బృందం

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నెహ్రూనాయక్

పెద్దవంగర, డిసెంబర్ 15: మండలంలోని బొమ్మకల్లుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జాటోత్ నెహ్రూనాయక్ శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.



హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకుడు నెహ్రూనాయక్



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు పుష్పగుచ్ఛం అందిస్తున్న భాస్కర్

## డిప్యూటీ సీఎంను కలిసిన మాల మహానాడు నాయకుడు

నెల్లికుదురు, డిసెంబర్ 15: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మల్లు భట్టివిక్రమార్కను జాతీయ మాలమహానాడు రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు అశోద భాస్కర్ శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో కలిశారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేశ్, డివిజన్ అధ్యక్షుడు గోడిశాల నవీన్, డివిజన్ నాయకులు ఎన్నమల్ల రాకేశ్, అద్దంకి యువసేన మండల అధ్యక్షుడు బాణాల సంజీవ తదితరులు పాల్గొన్నారు.